ప్రజాశక్తి
ఆదివారం 17 నవంబర్ 2024
8 పేజీలు

ఎన్‌టిఆర్

కృష్ణా

విత్తనాల కోసం ఎదురుచూపు

అదును దాటుతోందని రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి - పెడన : ఈ ఏడాది కూడా రబీ పంటల సాగు లేకపోవడంతో రైతన్నలు ఆరుతడి విత్తనాల కోసం ఎదురుచూస్తున్నారు. వీటిని బహిరంగ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేసి సాగు చేయలేమంటున్నారు. అయినా ప్రజాప్రతినిధులు, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారను. పెడన నియోజకవర్గం గూడూరు మండలంలో 19,268 ఎకరాల్లో 11,753 మంది రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారు. అలాగే పెడన మండలంలో 20,700 ఎకరాలను 10,900 మంది రైతులు సాగు చేస్తున్నారు. అయితే గత ఏడేళ్ల లాగానే ఈ ఏడాది కూడా దాళ్వా పంట లేదని నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు రెండు రోజుల క్రితం ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఈ రెండు మండలాల్లోనూ సగానికిపైగా వరి కోతలు పూర్తయ్యాయి. కానీ నేటికీ ఆరుతడి పంటలైన మినుము, (మిగతా 2లో)

అదును దాటిపోతోంది : తుమ్మ రంగారావు, రైతు

వరి కోత కోసి 20 రోజులు దాటింది. అసలే ఈ ఏడాది దిగుబడి తగ్గింది. ఖర్చులు కూడా రాలేదు. మళ్లీ ఎకరానికి రూ.12 వేలు ఖర్చు పెట్టి విత్తనాలు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. అదును దాటిపోయిన తర్వాత విత్తనాలు ఇచ్చినా మాకు ఉపయోగం ఉండదు.

15 రోజులుగా విత్తనాల కోసం తిరుగుతున్నా

పరసా నాగమల్లేశ్వరరావు, రైతు

కోత కోసిన తర్వాత 15 రోజుల నుంచి వ్యవసాయ కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నా. ఎవరూ సరైన సమాధానం చెప్పడం లేదు. నాకున్న రెండున్నర ఎకరాల్లో విత్తనాలు చల్లాలంటే రూ.30 వేలకుపైగా ఖర్చవుతుంది. అందువల్ల వెంటనే సబ్సిడీపై విత్తనాలు అందించాలి.

పిపిపి పద్ధతిలో స్మార్ట్ రోడ్లు

- విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర వెల్లడి
- 11 ప్రాంతాల్లో 17 కిలో మీటర్ల నిర్మాణం
- డ్రోన్ల ద్వారా సర్వే

సర్వే చేస్తున్న విఎంసి సిబ్బంది

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో స్మార్ట్ రోడ్ల నిర్మాణం కోసం శనివారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర డ్రోన్ల ద్వారా జరుగుతున్న సర్వేను పర్యవేక్షించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని మూడు సర్కిల్లోనూ పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్‌లో స్మార్ట్ రోడ్లను 11 ప్రాంతాల్లో నిర్మించేందుకు 17 కిలోమీటర్ల రోడ్ సర్వేను డ్రోన్ల ద్వారా నిర్వహించారు. రోడ్డుపై ఉన్న గుంతలు, డివైడర్, పేవర్ బ్లాగ్స్, ఫుటపాత్‌లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పైప్‌లైన్లను పరిగణనలోకి తీసుకుని రోడ్ సర్వే చేస్తున్నట్లు కమిషనర్ తెలిపారు స్మార్ట్ రోడ్ల ద్వారా కేవలం నాణ్యమైన రోడ్లనే కాకుండా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్షిప్ మోడల్ ద్వారా ఆదాయం పెంచే వనరులను కల్పించే విధంగా ప్రణాళికను రూపొందిస్తున్నామని తెలిపారు. స్మార్ట్ రోడ్ల నిర్మాణంతోపాటు ఏడాది పాటు నిర్వహణ బాధ్యత కూడా ఏజెన్సీ వారిదేనని తెలిపారు. సర్కిల్ వన్ పరిధిలో బిఆర్‌పి రోడ్, కేటీ రోడ్, నెహ్రూ రోడ్, కుమ్మరిపాలెం సెంటర్, సితార సెంటర్లో 7.3 కిలోమీటర్లు, సర్కిల్-2 పరిధిలో బిఆర్‌టిఎస్ రోడ్, సాంబమూర్తి రోడ్, జిఎస్ రాజు రోడ్, కండ్రిక జంక్షన్‌లో 6.2 కిలోమీటర్లు, సర్కిల్-3 పరిధిలో హెచ్‌టి లైన్, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, పిన్నమనేని పాలి క్లినిక్ రోడ్డులో 4.14 కిలోమీటర్లు, మొత్తంగా నగరపాలక సంస్థ పరిధిలో 17 కిలోమీటర్లు స్మార్ట్ రోడ్లను నిర్మిస్తున్నట్లు కమిషనర్ వెల్లడించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

- విజయవాడ ఆర్‌డిఓ కావూరి చైతన్య

ప్రజాశక్తి - విజయవాడ : రైతు శ్రేయస్సు దష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ధాన్యం కొనుగోలులో అధికారులు పటిష్ట సమన్వయంతో క్రియాశీలంగా పనిచేయాలని విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య అన్నారు. శనివారం విజయవాడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్‌డీవో చైతన్య... (మిగతా 2లో)

మచిలీపట్నంలోని కలెక్టర్ కార్యాలయం ధర్నా చౌక్ వద్ద ధర్నా చేస్తున్న అంగన్వాడీలు

మినీ సెంటర్లను మెయిన్‌గా మార్చాలి

ధర్నాలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మినీ అంగన్వాడీ ఏజెన్సీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం మచిలీపట్నంలో కృష్ణాజిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాచౌక్ వద్ద జరిగిన ఈ ధర్నాలో అంగన్వాడీలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి ఎ.రమాదేవి మాట్లాడుతూ పేద గర్భిణులు, బాలింతలు, చిన్న పిల్లలకు పలు రకాల సేవలందిస్తున్న అంగన్వాడీ మినీ వర్కర్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. మినీ సెంటర్లలో హెల్పర్లు లేకుండా అంగన్వాడీ టీచర్లు పని చేయడం భారంగా మారిందన్నారు. కేంద్ర ప్రభుత్వం మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని చేసిన నిర్ణయాన్ని అమలు చేయలేదన్నారు. మొదట్లో మినీ వర్కర్ లబ్ధిదారులకు ఆహార అందిస్తేచాలన్నారని, ఇప్పుడు మెయిన్ అంగన్వాడి సెంటర్లతోపాటు వర్కర్లు, హెల్పర్లు చేసే పనులను మినీ వర్కర్లతో చేయిస్తున్నారని తెలిపారు. మినీ స్కూల్ నడపడం, పిల్లలకు వంట చేయడం, పెరుగుతున్న యాప్‌ల భారం, ఆన్లైన్ వర్కులు, ఆఫ్‌లైన్ రికార్డులు... ఇలా అన్ని పనులూ చేయాల్సి వస్తోందన్నారు. ఇంత చేస్తున్నా కనీసం వర్కర్‌తో సమానంగా వేతనాలు ఇవ్వడం లేదన్నారు. 300 మంది వరకు జనాభా ఉంటే మినీ సెంటర్లుగా గుర్తించారన్నారు. దేశవ్యాప్తంగా యూనియన్ ఆధ్వర్యాన దశలవారీగా చేసిన పోరాటాల ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మినీ సెంటర్‌ను మెయిన్ సెంటర్‌గా మార్చాలని ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. పంజాబ్, మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణా రాష్ట్రాల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా (మిగతా 2లో)

బాలలూ...భళా

- ఉత్సాహభరితంగా ప్రదర్శనలు
- ఆకట్టుకున్న బెస్ట్ ఫ్రమ్ వేస్ట్
- పలు అంశాల్లో పోటీలు
- అద్భుత కళా నైపుణ్యంతో ఆకట్టుకున్న చిన్నారులు

విజయవాడ మొగల్రాజపురంలోని పిబి.సిద్ధార్థ కళాశాల ఆవరణలో ఎంతో ఉత్సాహభరితంగా ప్రారంభమైన అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండగ రెండో రోజూ శనివారం ఆయా వేదికలపై బాలలు చేసిన కళా ప్రదర్శనలు కనువిందు చేశాయి. వందలాది మంది పిల్లలు రంగురంగుల వేషధారణలతో వచ్చి సాంస్కతిక జాతరను తలపించారు. శాస్త్రీయ, జానపద నత్యాలు, విచిత్ర వేషధారణ అంశాల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. జానపద నత్యాలతో అలరించారు. చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు న్యాయనిర్ణేతలకే ఆశ్చర్యం కలిగించేలా తమ మేధస్సును ప్రదర్శించారు. స్పెల్ బి, వ్యాసరచన, ఉత్తరం రాయటం, కథా విశ్లేషణ వంటి పోటీల్లో పాల్గొన్న చిట్టి మేధావులు 'భళా' అనేవిధంగా తమ ప్రతిభను చాటారు. పర్యావరణ పరిరక్షణపై తయారు చేసిన స్లోగన్స్, పోస్టర్లు వినూత్నంగా, అలోచింపచేసేవిగా ఉన్నాయి. లఘు చిత్రాల విశ్లేషణ, దినపత్రికా పఠనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. వక్తత్వ పోటీల్లో పాల్గొన్న పిల్లలు అటు భావావేశాన్ని, ఇటు విషయ పరిజ్ఞానాన్ని చాటుకున్నారు. దేశభక్తి గీతాలాపన చేసిన విద్యార్థులు ఔరా అనిపించుకున్నారు. లఘు నాటిక ప్రదర్శనలో సామాజిక స్పహను కనపరిచారు.

(పూర్తి వివరాలు మధ్య పేజలో, 2వ పేజీలో)

మానవతావాది సిఆర్

ఫౌండేషన్ రజతోత్సవ సభలో వక్తలు

ప్రజాశక్తి - విజయవాడ : దేశ సమైక్యతకోసం నిరంతరం కషి చేసిన గొప్ప మానవతావాది చంద్ర రాజేశ్వరరావు అని వక్తలు కొనియాడారు. చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) ఫౌండేషన్ రజతోత్సవ సభ స్థానిక గాంధీనగర్‌లోని శ్రీ రామా ఫంక్షన్ హాల్లో శనివారం జరిగింది. ఈ సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏపీ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి ఆకుల వెంకట శేషసాయి ప్రసంగిస్తూ విలువలు మరువని దేశభక్తుడు సిఆర్ అన్నారు. సీఆర్ రాసింది వీలునామా కాదని విలువలనామా అని కొనియాడారు. ఆనాడు పార్టీల మధ్య చర్చలు మాత్రమే జరిగేవని, ఇప్పటిలా వ్యక్తిత్వ హననం లేదని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన సీఆర్ ఫౌండేషన్ గౌరవాధ్యక్షుడు డాక్టర్ కె.నారాయణ మాట్లాడుతూ సీఆర్ కషితోనే భూమి సమస్యలు జాతీయ స్థాయి అజెండాగా మారాయన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న చంద్ర రాజేశ్వరరావు ఫౌండేషన్ సేవలను నూతన ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ కేంద్రంగా విస్తరించనున్నట్లు వెల్లడించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు ధైర్యంగా నిలబడిన వ్యక్తి చంద్ర రాజేశ్వరరావు అన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ చంద్ర రాజేశ్వరరావు త్యాగాలు, నిరాడంబరతను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టి, ఉన్నత విద్యను అభ్యసించి వాటన్నింటినీ కాదని దేశ సమైక్యత కోసం పని చేశారని తెలిపారు. ప్రముఖ వైద్యులు డాక్టర్ జి.సమరం మాట్లాడుతూ సాంఘిక విప్లవ కారుడు, సమసమాజ నిర్మాణం కోసం పరితపించిన నాయకుడు సీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్ ఫౌండేషన్ అధ్యక్షుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పల్లా వెంకట రెడ్డి, ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, అక్కినేని వనజ తదితరులు పాల్గొన్నారు.

చంద్ర రాజేశ్వరరావు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి వెంకట శేషసాయి, సిపిఐ జాతీయ నాయకులు కె.నారాయణ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, డాక్టర్ సమరం, మాజీ ఎంఎల్‌సి జల్లి విల్సన్ తదితరులు

నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి తనిఖీలు ?

ప్రజాశక్తి- నందిగామ

నందిగామ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో తెలంగాణా రాష్ట్రం ఖమ్మం జిల్లా నుండి వచ్చిన ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహించినట్లు తెలిసింది. ఈనెల 13న ఉదయం నుండి సాయంత్రం వరకు పరిశీలించి ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన డాక్యుమెంట్లు తీసుకెళ్లినట్లు తెలిసింది.

నష్టపరిహారం పంపిణీలో అవకతవకలు ?

ప్రజాశక్తి- నందిగామ

ఈ ఏడాది సెప్టెంబర్లో వచ్చిన తుపాను కారణంగా దెబ్బతిన్న పంటల విషయంలో నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామ రెవెన్యూ పరిధిలో అసలైన లబ్ధిదారులకు నష్టపరిహారం అందక అన్నదాతలు లబోదిబో అంటున్నారు. కానీ సుబాబుల్, పంట వేయని భూములకు నష్టపరిహారం అందింది. దీనికి కారణం అర్హత లేకున్నా ముడుపులు చెల్లించిన వారికి మాత్రమే రెవెన్యూ అధికారులు పరిహారం అందిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. నష్టపోయిన రైతులకు పంటలవారీగా 33 శాతం పరిహారం అందించాలని అర్హులు కాని వారికి కూడా 100 శాతం నష్టపరిహారాన్ని అడవిరావులపాడు గ్రామ అగ్రికల్చర్ అధికారి ఇచ్చినట్లు పలువురు చెబుతున్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై పోలీసు కమిషనర్ సమీక్ష

ప్రజాశక్తి - విజయవాడ

ట్రాఫిక్ రద్దీ నియంత్రణపై శనివారం ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు సమీక్షించారు. నగరంలోని ఫంక్షన్ హాళ్లు, కళ్యాణ మండపాలు, హోటళ్ల యజమానులతో సమన్వయ సమావేశం నిర్వహించి చర్చించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని సిపి ఆదేశించారు. ఈ సమావేశంలో డిసిపిలు గౌతమి షాలీ, కష్ణమూర్తి నాయుడు, అడిషనల్ డిసిపి ఏ.వి.యల్.ప్రసన్న కుమారు, ఎసిపిలు, సిఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసానికి బాలోత్సవం దోహదం

ఎన్‌టిఆర్ జిల్లా డిఇఒ సుబ్బారావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విద్యార్థి సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి బాలోత్సవం వంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎన్‌టిఆర్ జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావు అన్నారు. స్థానిక మొగల్రాజపురంలోని సిద్ధార్థ కళాశాలలో బాలోత్సవం 7వ పిల్లల పండుగలో భాగంగా రెండో రోజు శనివారం ఆయా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. విజేతలకు డిఇఒ సుబ్బారావు సర్టిఫికెట్లు, బహుమతులను అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొనడం వలన విద్యార్థులలో విజ్ఞానంతోపాటు అన్ని రంగాల్లో ప్రతిభను ప్రదర్శించేందుకు అవకాశం లభిస్తుందన్నారు. అమరావతి బాలోత్సవం నిర్వాహకులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను నిర్వహించాలని ఆకాంక్షించారు. హేలాపురి బాలోత్సవం అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి బాలోత్సవంలో వేలాది మంది విద్యార్థులు భాగస్వాములు కావడం హర్షణీయమన్నారు. మానవతా రాష్ట్ర కన్వీనర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ పిల్లల పండుగలో ప్రతి ఏటా విద్యార్థుల సంఖ్య పెరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో అమరావతి బాలోత్సవం అధ్యక్షులు యు.వి.రామరాజు, కార్యదర్శి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాల నివారణపై బ్యాంకర్లతో సిపి సమావేశం

ప్రజాశక్తి - విజయవాడ :

సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మొదలగు సైబర్ నేరాలను నిరోధించేందుకు శనివారం వివిధ బ్యాంకర్లతో ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణకు ఇప్పటికే జిల్లాలో సైబర్ కమాండోలను, సోల్జర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ నేరాల నివారణపై ప్రజలను చైతన్య పరిచి వారిని సైబర్ సిటిజన్లుగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు గౌతమి షాలి, తిరుమలేశ్వర రెడ్డి కష్ణ మూర్తి నాయుడు, గుణ్ణం రామకష్ణ పాల్గొన్నారు.

AMRITA SAI INSTITUTE OF SCIENCE AND TECHNOLOGY
(AUTONOMOUS)
NBA (Tier-1) Accredited – CSE, ECE, EEE
Approved by AICTE, New Delhi
Permanently Affiliated to JNTU Kakinada, SBTET AP
Paritala, Kanchikacherla (MD), NTR (Dt.) asist@amritasai.org.in
Toll Free 1800 1212 369, www.amritasai.org.in

PGECET 2024 SPOT & CAT-B ADMISSIONS

There are few vacancies for Institutional Spot Admissions for the year 2024-25. Candidates who have not taken admission so far and desirous for admission in M. Tech (CSE, SE, PE, VLSI&ES, DECS) have to attend the institutional spot admissions on or before 20/11/2024 i.e, Wednesday in the college with all the original certificates. Seats will be allotted as per the norms of the Convener A.P-PGECET-2024 (Admissions). Candidates admitted under spot admission are not eligible for Tuition Fee Reimbursement.

Sd/-
Date:15/11/2024 *Secretary & Correspondent*

మొదటిపేజీ తరువాయి

విత్తనాల కోసం ఎదురుచూపు

పెసర వంటి విత్తనాలను రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందించలేదు. దీంతో బహిరంగ మార్కెట్లో కిలో రూ.100 నుండి రూ.120 వరకు రైతులు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఎకరానికి 20 నుంచి 25 కిలోల విత్తనాలను చల్లుతారు. ఎకరానికి రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు విత్తనాలకు ఖర్చవుతుంది. గత ప్రభుత్వం ఎకరానికి 8 కిలోల చొప్పున 80 శాతం సబ్సిడీపై విత్తనాలను రైతులకు పంపిణీ చేసింది. దీంతో రైతులకు కొంత ఊరట లభించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు దాటినా, ఖరీఫ్ వరి కోతలు ప్రారంభమై 20 రోజులైనా నేటికీ విత్తనాలను సరఫరా చేయలేదు. దీంతో రైతులపై మరింత భారం పెరగనుంది. ఈ విషయమై మండల వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి నూరిన్నీసాను వివరణ కోరగా ప్రభుత్వానికి నివేదిక పంపామని, అవి వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తామని తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు

ఖరీఫ్ (2024-25) ధాన్యం కొనుగోళ్లపై పౌర సరఫరాలు, వ్యవసాయం, రెవెన్యూ, మార్కెటింగ్, రవాణా తదితర శాఖల అధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. పంట కోతలు, ధాన్యం దిగుబడులు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, సిబ్బందికి శిక్షణ, ధాన్యం రవాణా, మిల్లులు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డీవో మాట్లాడుతూ ధాన్యం కొనుగోలుకు విజయవాడ డివిజన్ పరిధిలో 45 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 7, విజయవాడ రూరల్‌లో 15, మైలవరంలో 12, జి.కొండూరులో 10, విజయవాడ నార్త్ మండలంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కేంద్రాల్లో సిబ్బందితో పాటు ఎక్విప్‌మెంట్, గోనె సంచులు అన్నీ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సాధారణ రకం (కామన్) క్వింటాకు రూ. 2,300, 75 కిలోలకు రూ.1,725 అదేవిధంగా గ్రేడ్-ఎ రకం క్వింటాకు రూ. 2,320, 75 కిలోలకు రూ. 1,740 కనీస మద్దతు ధరగా ఉందని వివరించారు. షెడ్యూలింగ్ ప్రకారం గోనె సంచులు, రవాణా వాహనాలు, హమాలీలను సిద్ధంగా ఉంచుకోవాలని, ప్రతి కేంద్రంలో రెండు చొప్పున హమాలీ బందాలను సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఒకవేళ రైతే గోనె సంచులుగానీ, హమాలీలుగానీ, రవాణాగానీ ఏర్పాటు చేసుకుంటే ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఆ సొమ్మును ధాన్యం సొమ్ముతో సహా రైతు ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. మిల్లు సామర్థ్యానికి అనుగుణంగా ప్రణాళికతో ధాన్యాన్ని రవాణా చేయడం వల్ల అన్‌లోడింగ్‌లో జాప్యం జరక్కుండా చూడొచ్చన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ ముగిసిన 48 గంటల్లో రైతు ఖాతాకి సొమ్ము జమవుతుందని, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, కస్టోడియన్ అధికారులు, టెక్నికల్ సిబ్బంది.. ఇలా ప్రతిఒక్కరూ నిబద్ధతతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు. రైతుల సహాయార్థం జిల్లాస్థాయిలో కంట్రోల్ రూం నంబరు (7702003571) అందుబాటులో ఉందని ఆర్‌డీవో తెలిపారు. ఈసమావేశంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ తోట వెంకట సతీష్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయకుమారి, ఎంవీ ఇన్‌స్పెక్టర్ ఆర్.ప్రవీణ్‌తో పాటు తహసీల్దార్లు, మండల వ్యవసాయ అధికారులు, సహకార, మార్కెటింగ్ అధికారులు, వీఏఏలు తదితరులు పాల్గొన్నారు.

మినీ సెంటర్లను మెయిన్‌గా మార్చాలి

మార్చారని వివరించారు. మన రాష్ట్రంలోనూ ఆ విధానాన్నే అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీనిపై గత మూడేళ్లుగా పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది డిసెంబర్లో జరిగిన 42 రోజుల సమ్మె ఫలితంగా మొదటిసారిగా మెయిన్ వర్కర్లతో సమానంగా ఉద్యోగ విరమణ సౌకర్యం రూ.20 వేల నుండి లక్ష రూపాయలకు పెంచుతూ ప్రభుత్వం జీఓ ఇచ్చిందని తెలిపారు. యూనియన్ జిల్లా అధ్యక్షులు నిర్మల జ్యోతి మాట్లాడుతూ రిటైర్మెంట్ బెనిఫిట్, సమ్మె ఒప్పందంలో అదనపుగా మరో రూ.20 వేలు ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయడంలేదన్నారు. సమ్మె సందర్భంగా కూటమి నేతలు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చి ఐదు నెలలవుతున్నా అమలు చేయలేదని విమర్శించారు. సిఐటియు జిల్లా నాయకులు బి.సుబ్రహ్మణ్యం, సిహెచ్.జయరావు, టి.చంద్రపాల్ అంగన్వాడీల ధర్నాలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈకార్యక్రమంలో హెచ్.నాంచారమ్మ, ప్రాజెక్టు లీడర్ వై గీతా, విజయలక్ష్మి, రాజారత్నం, సుజాత, సౌజన్య, కె.లక్ష్మి పాల్గొన్నారు.

మహారాజశ్రీ నందిగామ 16వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
జి.డబ్ల్యు.ఓ.పి. నెం. 66 / 2024

బిట్వీన్ :
ఆళ్ళ శివకృష్ణ, S/o. రాజేంద్రప్రసాద్, హిందువు, వయస్సు 36 సం॥లు, ప్రైవేట్ ఉద్యోగి, డోర్ నెం. 9/281, గౌరీశంకరపురం, గుడివాడ కృష్ణాజిల్లా. ...... పిటిషనర్

మరియు

ఆళ్ళ సింధు, భర్త: శివకృష్ణ, డాటరాఫ్ ఎమ్. హరిప్రసాద్, హిందువు, వయస్సు 32 సం॥లు, గృహిణి, కేరాఫ్ ఆర్కిమెడీస్ లేబొరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్, జయంతిపురం గ్రామం, జగ్గయ్యపేట మండలం, కృష్ణా జిల్లా. .... రెస్పాండెంట్

పై నెంబరు గల గార్డియన్ ఓ.పి.నెం.66/2024 నందు మైనర్ అయిన ఆళ్ళ సాయి శ్రీహాన్‌కి తన తండ్రి అయిన ఆళ్ళ శివకృష్ణ గార్డియన్గా వ్యవహరించుటకు మరియు తన కష్టడి కొరకు పిటిషన్ దాఖలు చేసి యున్నారు. కావున ఆళ్ళ శివకృష్ణని గార్డియన్‌గా నియమించుటకు ఏవిధమైన ఆక్షేపణలు వున్న యెడల ది.21-11-2024వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయముగా గానీ, మీ తరపున న్యాయవాది గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలుపవలెను. లేని పక్షమున పరోక్షమున తీర్మానము చేయబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

వాయిదా : 21-11-2024 **ఇట్లు**
ఎస్.దస్తగిరి, అడ్వకేట్,
గుడివాడ, కృష్ణాజిల్లా.

IN THE COURT OF THE HON'BLE VIII th ADDITIONAL DISTRICT JUDGE AT VIJAYAWADA
I.A.No 143/2023 in O.S.No.275/2015

Between
Panda Kumar & Others. ....Plaintiffs
And
Panda Appanna & Others ....Defendants
To (R18)
Udari Suguna Devi, D/o Ramulu,
D.No. 32-42/2-1, Maruthinagar,
Vijayawada, NTR District.

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టువారు తమకు ఎన్నిసార్లు నోటీసులు పంపించినా. తమరు తీసుకో నందున. శ్రీ శ్రీ కోర్టువారు ది. 12-11-2024వ తేదీన ప్రతికా ముఖముగా నోటీసులు జారీ చేయుటకు ఆర్డరు జారీచేసియున్నారు. కావున తమరు ది. 29-11-2024 తేదీ ఉదయం గం. 10.30 ని॥ లకు మీరు గాని లేక మీ తరపున న్యాయవాది గారు గాని హాజరు అయ్యి తమ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యడల శ్రీ కోర్టువారు పై ఉదహరించిన పిటీషను తమ పరోక్షమున తీర్మానించెదరు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము)

వాయిదా తేది: 29-11-2024

వాది తరపు అడ్వకేట్.
డి.బుచ్చిబాబు,
పిటిషనర్ తరపు అడ్వకేట్,
విజయవాడ - 11,
ఎన్.టి.ఆర్.జిల్లా. సెల్. 9490608033

డిఎస్‌సి ఉచిత శిక్షణా కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ప్రభుత్వం ఏర్పాటు డీఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్లను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎపిఎస్ ఆర్‌టిసి చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నం పద్మావతి మహిళా హిందూ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఈడేపల్లి, ప్రాంగణంలో శనివారం డిఎస్‌సి ఉచిత శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. రెండు నెలల పాటు ఈ శిక్షణా తరగతుల కొనసాగనున్నాయన్నారు. అభ్యర్థులకు నెలకు రూ.1500 స్టయిఫండ్‌తోపాటు రూ. 1000లు పుస్తకాల కొనుగోలుకు అందజేయనున్నామన్నారు. ఈ కార్యక్రమము లోజిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి జి. రమేష్, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి పణి దూర్జటి,జె . కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ మచిలీపట్నం రిటైడ్ ప్రిన్సిపాల్ డి.యస్.ఎన్. శాస్త్రి పాల్గొన్నారు.

కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

45 మందికి ఉచిత కంటి పరీక్షలు

ప్రజాశక్తి చల్లపల్లి : లయన్స్ క్లబ్ చల్లపల్లి వి ఆర్ కె నగర్ వారి ఆధ్వర్యంలో స్థానిక లయన్ నర్రా రమాదేవి సాయిబాబు మల్టీ పర్పస్ సర్వీస్ సెంటర్లో శనివారం ఉచిత కంటి శుక్లముల పరీక్షా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ వెంకటరావు 45 మందికి నేత్ర పరీక్షలు నిర్వహించి 13 మంది ఐఓఎల్ ఆపరేషన్ కు ఎంపిక ఎంపిక చేశారు. ఈ శిబిరం కు తగిరిశ సాంబశివరావు కుటుంబ సభ్యులు మండవ మనోజ్ చౌదరి, భానుజ సాయి, చిరంజీవి లషిక చౌదరి మరియు దొప్పలపూడి హవిష్ చౌదరి ఆర్థిక సాయం అందించారు. జిల్లా అడిషనల్ కార్యదర్శి నర్రా సాయిబాబు, అధ్యక్షులు రాయపాటి రాధాకష్ణ , కార్యదర్శి కస్తూరి వెంకట వరప్రసాద్ , కంఠంనేని సుధాకర్, ఉప్పల సాంబశివరావు, జిల్లా కాబినెట్ సభ్యుడు తగిరిశ సాంబశివరావులు పరివేక్షించారు.

18న ఉద్యోగులకు ప్రత్యేక గ్రీవెన్స్ : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 18వ తేదీ సోమవారం ఉదయం 10:30 నుండి 11:30 గంటల వరకు మచిలీపట్నం కలెక్టరేట్లో ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై వినతులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఒక ప్రకటనలో తెలిపారు. కావున జిల్లాలోని సర్వీస్‌లో ఉన్న, పదవీ విరమణ చేసిన ఔట్సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

నడక, పరుగుతో ఆరోగ్యం

ప్రజాశక్తి-గన్నవరం : నెట్టూరి టెక్నీకల్ ట్రైనింగ్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ డే సంద ర్భంగా గన్నవరం బాయ్స్ హైస్కూల్ గ్రౌండ్ నందు జరిగిన కార్యక్రమాన్ని రిబ్బన్ కటింగ్ చేసి జడ్పిటిసి ఎలిజబెత్ రాణి ప్రారంభించారు. మాట్లాడుతూ నడక, పరుగు, మనిషికి ఆయుషుకి ఆరోగ్యానికి ఎంతో దోహదం చేస్తుందని అన్నారు. మనిషి తిసుకునే ఆహారం కల్తీతోను హానికరంతో ఉంటుందని దానిని నివారించటానికి మందులుకన్నా ఆటలు, యాక్సిర్ సైజులు లాంటివి తప్పని సరిగా చేయాలన్నారు. అందుకు విద్యార్థి దశనుండే అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిటిఎఫ్ ట్రేనింగ్ పౌండేషన్ ప్రిన్సిపాల్ మహేందర్, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె.వి.ఆర్ కిషోర్ పాల్గొన్నారు.

పాఠశాలకు కూలర్ బహూకరణ

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండలంలోని వెల్దిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1982-1983 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వపు విద్యార్థులు పాఠశాలకు 60 లీటర్ల మినరల్ వాటర్, కూలర్‌ను బహూకరించారు. వీటిని మండల విద్యాశాఖ అధికారి- 2 జే సాంబశివరావు శనివారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సాంబశివరావు మాట్లాడుతూ పుట్టిన ఊరును, కన్నవారిని, చదువు చెప్పిన గురువులను, చదువుకున్న పాఠశాలను నిరంతరం గుర్తుంచుకోవాలని అన్నారు. మనం ఎంత ఎదిగినా మన జీవితానికి పునాదులు వేసి ఎదుగుదలకు మార్గం చూపిన విద్యాసంస్థ కీలకమని, అలాంటి విద్యా సంస్థను గుర్తుంచుకుని పాఠశాల అభివృద్ధికి సహాకరించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థుల కమిటీ సభ్యులు టి వి లక్ష్మణస్వామి, మల్లేశ్వరరావు,జె రాంబాబు, పి సాంబశివరావు, ఎస్ విజయకుమారి పాల్గొన్నారు.

వాటర్ కూలర్ ప్రారంభిస్తున్న దృశ్యం

8వ రోజుకు రిలే దీక్షలు

దీక్షల్లో కూర్చున రైతులు, రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి-బంటుమిల్లి : దాళ్వా సాగుకు ప్రభుత్వం అనుమతివ్వాలని కోరుతూ బంటుమిల్లి సెంటర్‌లో రైతుసంఘం, అఖిలపక్ష రైతులు చేస్తున్న నిరాహారదీక్షలు శనివారంతో 8వ రోజుకు చేరాయి. ఈసందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ బంటుమిల్లి మెయిన్ కాలువ పరిధిలో దాల్వావరి సాగుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చి, ఉప్పు ప్రాంతమైన భూములను, రైతాంగాన్ని ప్రభుత్వం కాపాడాలని కోరారు. రైతుసంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, బంటుమిల్లి మండల రైతు సంఘం కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సుజ్ఞానం జనార్ధనరావు, ప్రత్తి లక్ష్మణరావు, పుప్పాల నరసింహారావు, నల్లగంచు సత్యన్నారాయణ, రాయపురెడ్డి జోజిబాబు, మాజేటి శ్రీనివాసరావు , సుంకర పాములు, నాగిశెట్టి చంద్ర శేఖర్, గౌరిశెట్టి వెంకట నారాయణ, సుంకర వెంకన్న, వంగలరాజా , మల్లా ఆంజనేయులు , ప్రత్తి కృష్ణ పాల్గొన్నారు.

చినకళ్ళేపల్లిలో గోకులాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండలం చినకళ్ళేపల్లి ఎస్సీ కాలనీలో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మినీ గోకులాలు ఏర్పాటులో భాగంగా శనివారం గోకులాలకు శంకుస్థాపన జరిగింది. ఈ కార్యక్రమంలో తొలుత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగజీవన్ రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న అవనిగడ్డ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దిరిశం వెంకట్రావు, ఎస్సీ కాలనీలోని జుజ్జువరపు నాగరాణి కి వచ్చిన 2.3 లక్షల గోకులం షెడ్డును, ఎన్ మోహన్ రావుకి వచ్చిన 1.2 లక్షలు గోకులం షెడ్లుకు శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ దళితువాడలో ఉన్న పాడి రైతులను గుర్తించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ గోకులాలను నిర్మించుకోవడానికి పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల మండల క్లస్టర్ ఇంచార్జ్ గుత్తికొండ వరప్రసాద్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుత్తికొండ వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు మల్లంపాటి సుధాకర్ రావు, కనగాల బెనర్జీ, అంగత సూర్యనారాయణ, వెలివెల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

గోకులాలకు శంకుస్థాపన చేస్తున్న దిరిశం వెంకటరావు

కలెక్టర్‌పై అభిమానాన్ని చాటుకున్న ఉపాధ్యాయుడు

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పెన్సిల్‌తో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకె బాలాజీ చిత్రాన్ని గీసి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు కలెక్టర్‌పై తన అభిమానాన్ని చాటుకున్నాడు. ఉంగుటూరు మండలంలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న పులవర్తి ఎలీషా అనే ఉపాధ్యాయుడు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ చిత్రాన్ని పెన్సిల్‌తో గీసి ఎస్సీ,ఎస్టి ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ తో కలసి కలెక్టర్ కు అందజేశారు. జిల్లా కలెక్టర్ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి కలెక్టర్ తరచూ ప్రభుత్వ పాఠశాలలను సందర్శిస్తూ, పిల్లలతో కలిసి భోజనం చేస్తూ చదువు ప్రాధాన్యతను పిల్లలకు వివరిస్తూ ,ఉపాధ్యాయులకు తగిన సూచనలు ఇవ్వటంపై కలెక్టర్ పై తనకు మరింత అభిమానం, గౌరవాన్ని పెంచేలా చేసాయని ఉపాధ్యాయుడు ఎలీషా పేర్కొన్నారు. ఉపాధ్యాయులు పులవర్తి ఎలీషాకు కలెక్టర్ డీకే బాలాజీ కృతజ్ఞతలు తెలిపారు.

18న గన్నవరంలో జాబ్‌మేళా

ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కల్పన శాఖ, డి ఆర్ డి ఎ - సీడాప్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, గన్నవరం సంయుక్త అద్వర్యంలో ఈనెల 18న అనగా సోమవారం గన్నవరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఒకేషనల్ ఉపాధి కల్పన అధికారి సత్య బ్రహ్మం, జిల్లా నైపుణ్యాభివద్ధి అధికారి డా. పి. నరేష్ కుమార్, గన్నవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.పద్మావతి తెలిపారు. ఈ జాబ్ మేళాలో దీపక్ నెక్సన్ ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, కురాకు ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ , టెక్నోటాస్క్ బిజినెస్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు ఇంటర్, డిప్లొమా (మెకానికల్), డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు వారు అర్హులని, ఎంపిక అయిన వారికి నెలకు సుమారు రూ.12,000 నుండి రూ.29,000ల వరకు శాలరీ ఉంటుందన్నారు. వివరాలకు 94940 05725 నంబర్ను సంప్రదించాలని తెలిపారు.

కాల్వలోదూకి వ్యక్తి ఆత్మహత్య

మృతుడు బిట్రా పోతురాజు

ప్రజాశక్తి-ఉయ్యూరు : కుటుంబసభ్యుల మనస్పర్ధల నేపధ్యంలో మనస్థాపంతో కాల్వలోకి దూకి వ్యక్తి ఆత్మ హత్య చేసుకున్న సంఘటన గండిగుంట పంచాయతీ పరిధి వెంకటాపురంలో శనివారం వేకువజామున జరిగింది. రూరల్ ఎస్సై సురేశ్ బాబు తెలిపిన వివరాలప్రకారం వెంకటాపురంలో బిట్రా పోతురాజు(44) కిరాణాషాపు నడుపుతుంటాడు. భార్యభర్తలకు మనస్పర్ధలు రాగా భార్యతో గొడవపడి మనస్థాపంతో పుల్లేరుకాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం సాయంత్రం కాల్వలో పోతురాజు మృతదేహం లభ్యం కాగా వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

సచివాలయ ఉద్యోగిపై కేసు

ప్రజాశక్తి-గుడివాడరూరల్: గ్రామ సచివాలయంలో పనిచేసే ఉద్యోగి తనను నమ్మించి పెళ్లి చేసుకుని వదిలేసాడని అడిగితే కులం పేరుతో దూషిస్తున్నాడని ఓ యువతి గుడివాడ గ్రామీణ పోలీసులను ఆశ్రయించింది. పోలీసుల కథనం ప్రకారం గుడివాడ మండలంలోని ఓ గ్రామ సచివాలయంలో యువతి (32) తల్లి వీఆర్‌ఏగా పనిచేస్తుంది. ఆమెకు అనారోగ్యంగా ఉన్న సమయంలో తల్లి వీధులను యువత నిర్వర్తించేది. ఈ నేపథ్యంలో సర్వేయర్ విశ్వనాథం రాజేష్‌తో ప్రేమలో పడి 2024 ఏప్రిల్ లో వివాహం చేసుకున్నారు. మన వివాహం సంగతి ఎవరికి చెప్పొద్దని నచ్చజెప్పి రాజేష్ ఆమెను ఇంటికి పంపాడు. వారి పెళ్లి విషయం ఇటీవల రాజేష్ సోదరుడికి తెలిసింది. ఈ నేపథ్యంలో తనను కాపురానికి తీసుకెళ్లాలని ఆమె కోరగా రాజేష్ అతని కుటుంబ సభ్యులు కులం పేరుతో తీవ్ర పదజాలంతో దూషించారని యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్సై చంటిబాబు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంతోపాటు పోలీస్ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు : సిఐ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో ఎక్కడ మధ్యం బెల్టు షాపులు నిర్వహించినా కఠినచర్యలు తీసుకుంటామని ప్రొహిబిషన్, ఎక్సైజ్ సి.ఐ వెంకటరమణ హెచ్చరించారు. శనివారం స్థానిక గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మద్యం పాలసీ తీసుకువచ్చిందని, మద్యం షాపుల విషయంలో ప్రభుత్వం నిబంధనలకు అనుగుణంగానే అన్ని షాపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుడివాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ పరిధిలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామన్నారు.

దత్తాత్రేయులుకు సత్కారం

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జిగా శిష్టా దత్తాత్రేయులును నియమించడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వడ్డాది రాజేష్ అన్నారు. శనివారం స్థానిక అతిథి ఇన్ హోటలో పట్టణ కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గుడివాడ నియోజవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జిగా శిష్టా దత్తాత్రేయులును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సదర్ల నాగేంద్రతో కలసి రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల దత్తాత్రేయులును నియమించి గుడివాడలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.

నాటక ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి-గన్నవరం : నవజీవన్ బాల భవన్ ఆద్వర్యంలో శనివారం బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో శ్రీ లంకా వీరయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు "యువతా మేలుకో - నడవడిక మార్చుకో" అనే అంశంపై నాటక ప్రదర్శన పోటీలను నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాపులపాడు హెడ్ కానిస్టేబుల్ ఆర్. రఘు మాట్లాడుతూ విద్యార్థులు మంచి బాటలో నడవాలని, చెడు అలవాట్లకు లోనుకాకూడదు అని సూచించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. మహిళా సంరక్షణ కార్యదర్శి సోనీ, జిల్లాపరిషత్ ఉన్నత ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాలలూ...భళా...

• ఉత్సాహభరితంగా ప్రదర్శనలు

ప్రజాశక్తి - విజయవాడఅర్బన్ : విజయవాడ మొగల్రాజపురంలోని పిబి.సిద్ధార్థ కళాశాల ఆవరణలో ఎంతో ఉత్సాహభరితంగా ప్రారంభమైన అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండగ రెండో రోజూ వేదికలు కోలాహలంగా కనువిందు చేశాయి. పండుగ వాతావరణాన్ని తలపించింది. విజయవాడ పరిసర ప్రాంతాల పాఠశాలల నుండి హాజరైన వందలాది మంది పిల్లలు రంగురంగుల వేషధారణలతో వచ్చి సాంస్కృతిక జాతరను తలపించారు. శాస్త్రీయ, జానపద నత్యాలు, విచిత్ర వేషధారణ అంశాల్లో పిల్లలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. సిద్ధార్ధ కళాశాల ఆడిటోరియంలో రెండు రోజులపాటు జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో ప్రదర్శించిన జానపద నత్యాలు శనివారం ముగిశాయి. జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జరిగిన చిత్రలేఖనం పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు న్యాయనిర్ణేతలకే ఆశ్చర్యం కలిగించేలా తమ మేధస్సును ప్రదర్శించారు. అకడమిక్ విభాగంలో స్పెల్ బి, వ్యాసరచన, ఉత్తరం రాయటం, కథా విశ్లేషణ వంటి పోటీల్లో పాల్గొన్న చిట్టి మేధావులు 'భళా' అనేవిధంగా తమ ప్రతిభను చాటారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై జరిగిన విచిత్ర వేషధారణలో విద్యార్థులు రకరకాల దుస్తులు, అలంకరణలతో కనువిందు చేశారు. వారు తయారు చేసిన స్లోగన్స్, పోస్టర్లు వినూత్నంగా, అలోచింపచేసేవిగా ఉన్నాయి. చిత్రలేఖనం మూడు విభాగాల్లోనూ విద్యార్థులు భాషకందని భావాన్ని వ్యక్తం చేస్తూ తమదైన సజనాత్మకతను చాటుకున్నారు. వ్యర్థంలోనే పరమార్థం అంటూ వ్యర్థ పదార్థాల నుంచి పిల్లలు తయారుచేసిన రకరకాల నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. బంకమట్టితో రకరకాల ఆకతుల్లో బొమ్మలు తయారు చేసి తమ సజనాత్మకతను ప్రదర్శించారు. లఘు చిత్రాల విశ్లేషణ, దినపత్రికా పఠనం ఆద్యంతం ఆసక్తిగా సాగింది. వక్తత్వ పోటీల్లో పాల్గొన్న పిల్లలు అటు భావావేశాన్ని, ఇటు విషయ పరిజ్ఞానాన్ని చాటుకున్నారు. తెలుగు, ఇంగ్లీష్ రైమ్స్ శ్రావ్యంగా ఆలపించి అలరింపచేశారు. దేశభక్తి గీతాలాపన చేసిన విద్యార్థులు ఔరా అనిపించుకున్నారు. లఘు నాటిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు తమదైన సామాజిక స్పృహను కనపరిచారు. ఈ సందర్భంగా ఆడిటోరియంలో జరిగిన సదస్సులకు అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, కార్యదర్శి మురళీమోహన్ అధ్యక్షత వహించారు. హేలాపురి బాలోత్సవ్ అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ అమరావతి బాలోత్సవం స్ఫూర్తితో తాము కూడా ఇలాంటి బాలల పండగ నిర్వహిస్తామన్నారు. మానవతా రాష్ట్ర కన్వీనర్ ఎం.కోటేశ్వరరావు మాట్లాడుతూ బాలల ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. జానపద నత్య ప్రదర్శించిన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్బారావు, ఇతర అతిథులు పతకాలు, జ్ఞాపికలు, సర్టిఫికెట్లు అందచేశారు.

మాట్లాడుతున్న జెవివి నాయకులు మురళీకృష్ణ

బహుమతులు అందజేస్తున్న గోళ్ల నారాయణరావు

పలు అంశాల్లో పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : అమరావతి బాలోత్సవం 7వ పిల్లల పండుగ రెండో రోజు శనివారం విజయవాడ మొగల్రాజపురంలోని సిద్ధార్థ ఆడిటోరియంలో వివిధ కళా రూపాలతో ప్రదర్శనలతో చిన్నారులు సందడి చేశారు. ఉదయం అకడమిక్, కల్చరల్ విభాగాల్లో పలు రకాల పోటీలు జరిగాయి. వివిధ పాఠశాలల నుండి సుమారు 4వేల మంది విద్యార్థులకుపైగా పాల్గొన్నారు. సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో జరిగిన జరిగిన పోటీల్లో విద్యార్థులు నువ్వా నేనా అన్నట్లుగా ప్రదర్శనలు ఇచ్చారు. అకడమిక్ విభాగంలో చిత్రలేఖనం, బెస్ట్ ఫ్రమ్ వేస్ట్, షార్ట్ ఫిల్మ్ విశ్లేషణ, దినపత్రిక పఠనం, కథా విశ్లేషణ, వక్తృత్వం అంశాల్లో పోటీలు జరిగాయి. కల్చరల్ విభాగంలో జానపద నత్యం, క్లాసికల్ డ్యాన్స్, జానపద గీతాలాపన, రైమ్స్ తెలుగు, ఇంగ్లీష్, దేశభక్త, అభ్యుదయ గీతాలపనలో పోటీలు జరిగాయి.

ఆకట్టుకున్న బెస్ట్ ఫ్రమ్ వేస్ట్

బాలోత్సవంలో బెస్ట్ ఫ్రమ్ వస్ట్ ఈవెంట్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పనికిరాని వస్తువులు, పేపర్లు, వాడేసిన వస్తువులతో అందమైన ఆకతులను తయారు చేసి విద్యార్థులు ప్రదర్శించారు. పాడైన వస్తువులతో ఇంటిని ఏవిధంగా అందంగా అలంకరించవచ్చో చక్కగా చేసి చూపించారు.

అద్భుత కళా నైపుణ్యత

సీనియర్స్, జూనియర్స్ విభాగాల్లో విడివిడిగా చిత్రలేఖనంపై పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో విద్యార్థులు చక్కటి నైపుణ్యంతో ప్రస్తుత అంశాలకు అనుగుణంగా చిత్రాలను గీశారు.

నృత్యాలు చేస్తున్న విద్యార్థినీలు

బహుమతులు ప్రదానం చేస్తున్న డిఇఒ యువి సుబ్బారావు

నృత్యాలు చేస్తున్న విద్యార్థినీలు

పలుచోట్ల జాతీయ పత్రికా దినోత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ప్రెస్‌క్లబ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పత్రిక దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు రొట్టెలు, పళ్ళు పంపిణీ చేశారు. **మైలవరం :** ఎపియుడబ్ల్యుజె శాఖ ఆధ్వర్యంలో శనివారం జాతీయ పత్రికా దినోత్సవాన్ని మైలవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు రొట్టెలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ దాడి చంద్రశేఖర్, ఎస్ఐ కె.సుధాకర్, ప్రభుత్వాసుపత్రి వైద్యులు డాక్టర్ అమర్ పాల్గొన్నారు. **విస్సన్నపేట :** న్యాయపరమైన సమస్యలను ప్రజల తరపున వెలుగులోకి తీసుకువచ్చే విషయంలో ముందు వరుసలో ఉండేది మీడియా అనిఎస్.ఐ జి.రామకృష్ణ అన్నారు. జాతీయ పత్రికా దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని వెలుగు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహాశీల్దార్ కె.లక్ష్మికళ్యాణి, ఎస్ఐ జి.రామకృష్ణ , ఎంపిడిఒ చిన్న రాట్నాలు హాజరయ్యారు. వెంపాటి వేమన, మురుగుల ప్రసాద్ మీడియా మిత్రులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. **జి.కొండూరు :** జిల్లా జి.కొండూరు తహాశీల్దార్ కార్యాలయంలో ఘనంగా జాతీయ పత్రిక దినోత్సవం శనివారం సాయంత్రం జరిగింది .ఈ సందర్భంగా తహసిల్దారు చాట్ల వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్ట్ కె.శివ నాగేశ్వరరావు కలిసి కేకును కట్ చేసి పాత్రికేయులకు శుభాకాంక్షలు తెలిపారు. పాత్రికేయులు సమాజాభివృద్ధికి పాటుపడేందుకు పత్రికలు ఒక ఆయుధం అని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాత్రికేయులు, అధికారులు కలిసి పనిచేయాలన్నారు. **గొల్లపూడి :** అంకితభావం, నిష్పక్షపాతం, ప్రజలు మేలు కోసం చూపే తెగువ పత్రికా విలేకరులకు అవసరమని మైలవరం నియోజకవర్గం ఎంఎల్‌ఎ వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. ప్రజలను చైతన్య పరచడంలోనూ, ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయడంలోనూ పాత్రికేయుల సేవలు ఎనలేనివి అని ఆయన కొనియాడారు.

ప్రముఖ చిత్రకారుడు జగన్మోహనరావుకు అవార్డు

ప్రజాశక్తి - భవానీపురం : కలకత్తాకు చెందిన డ్రీమ్ పెయింట్ బ్రష్ సంస్థ దేశవ్యాప్తంగా నిర్వహించిన జాతీయస్థాయి ఆన్‌లైన్ ఆర్ట్ అండ్ ఫోటోగ్రఫీ పోటీల్లో విజయవాడకు చెందిన ప్రముఖ చిత్రకారుడు, గిరిజన గీత శిల్పి డాక్టర్ బొండా జగన్మోహనరావుకు మెగా అవుట్ స్టాండింగ్ అచీవ్‌మెంట్ అవార్డు లభించింది. భవానీపురంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివసిస్తున్న బొండా జగన్మోహనరావు శనివారం మధ్యాహ్నం కొరియర్ ద్వారా ఈ అవార్డును అందుకున్నారు. గిరిజనుల జీవన విధానంపై తాను గీసిన చిత్రాలకు గానూ ఈ అవార్డులు లభించినట్లు బొండా జగన్మోహనరావు వివరించారు.

కాల్వలు, రిటైనింగ్ వాల్ నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గంలోని 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో ఉన్న సమస్యలను కార్పొరేటర్ బోయి సత్యబాబు విఎంసి కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ నేపథ్యంలో శనివారం డి.ఇ. కరుణాకర్, ఎఇ శ్రీనివాస్ సంబంధిత ప్రాంతాన్ని పరిశీలించటం జరిగింది. కాలువలు, రోడ్లు రిపేర్లు, రిటైనింగ్ వాల్, నిర్మాణం, రిపేర్లు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. శానిటరీ సెక్రెటరీ బాలాజీ నాయక్‌చ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

అధికారులకు సమస్యలను వివరిస్తున్న సత్యబాబు

పల్లాను కలిసిన యేదుపాటి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని ఎన్టీఆర్ జిల్లా మీడియా కో-ఆర్డినేటర్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య శనివారం రాష్ట్ర టిడిపి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా పల్లా శ్రీనివాసరావును కలిశారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గానికి త్వరగా ఇన్‌చార్జిని నియమించాలని రామయ్య ఈ సందర్భంగా కోరారు.

పోసానిపై ఫిర్యాదు

ప్రజాశక్తి - అవనిగడ్డ : టిటిడి చైర్మన్ టీవీ5 చైర్మన్ బిఆర్ నాయుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైసిపి నేత, నటుడు పోసాని కృష్ణ మురళిపై నియోజకవర్గ టీవీ5 రిపోర్టర్ వై.సుబ్బారావు అవనిగడ్డ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. శనివారం ఆనిగడ్డ సిఐ కార్యాలయంలో సిఐ యువ కుమార్ సమక్షంలో ఎస్ఐ శ్రీనివాసరావుకు ఫిర్యాదు అందజేశారు.

ప్రజలపై భారాలను ఉపసంహరించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - తిరువూరు : ఆదాయాన్ని పెంచుకునేందుకు పేద మధ్యతరగతి ప్రజలపై రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం భారాలు మోపుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ విమర్శించారు. సిపిఎం తిరువూరు రూరల్ మండల మహాసభ తిరునగరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన మునకుల్ల గ్రామంలో జరిగింది. ముందుగా పార్టీ పతాకాన్ని ఎగురవేశారు. పార్టీ శ్రేణులు అమరవీరులకు జోహార్లు అర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డి.వి.కృష్ణ మాట్లాడుతూ ప్రజలు కొనుగోలు చేసే వస్తువులపై ఒకశాతం పన్ను పెంచుకునే అవకాశం ఇవ్వాలని చంద్రబాబు కేంద్ర ఆర్థిక మంత్రిని అడగటం సిగ్గుచేటని చెప్పారు. వైసిపి ప్రభుత్వంలో భారాలు అదికమయ్యాయని, తాము అధికారంలోకి వస్తే, ఏవిధమైన ధరలు పెంచమని చెప్పిన చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాలుగు నెల్లలోనే అధికార భారాలు మోపుతున్నారని అన్నారు. ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాల కోసం అన్వేషించకుండా పేదలు నిత్యం ఉపయోగించే వస్తువులపై ఒక శాతం జిఎస్‌టి పెంచుకునే అవకాశం కల్పించమని చంద్రబాబు అడుగుతున్నారంటే ఇంతకంటే దుర్మార్గం మరొకటి ఉండదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేకల నాగేంద్ర ప్రసాద్, మండల కార్యదర్శి సాంబారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

ఆటో యజమానులపై ఫైనాన్షిర్ల వేధింపులు ఆపాలని ధర్నా

ప్రజాశక్తి - విజయవాడ : ఆటో యజమానులపై ప్రైవేట్ ఫైనాన్సర్ల వేధింపులు ఆపాలని కోరుతూ అలంకార్ ధర్నా చౌక్ వద్ద విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ప్రభుత్వ బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇప్పిస్తామని చెప్పి 5.నెలల గడుస్తున్నా ఇప్పటికీ అమలు కాకపోవటంతో ఆటో యజమానులు ప్రైవేట్ ఫైనాన్సర్లను ఆశ్రయించాల్సి వస్తుందని ఆటో కిరాయిలు లేకపోవడంతో కుటుంబాలని పోషించుకోలేని పరిస్థితుల్లో ఆటో ఫైనాన్స్‌లు కట్టలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. విజయవాడ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావు మాట్లాడుతూ కరోనా, వోలా, ఉబర్, రాపిడ్, బుడమేరు ముంపు కారణంగా ఆటో కార్మికులు తీవ్రంగా నష్టపోయారని ఇటువంటి తరుణంలో ఆటో యజమానులను ప్రైవేట్ ఫైనాన్సర్లు మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి వేధింపులకు దిగటం తగదన్నారు. ఫైనాన్సర్ల యజమానులు ఇప్పటికైనా వేధింపులు ఆపి 3 నెలలపాటు మారిటోరియం ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విజయవాడ సెంట్రల్ సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.హనుమంతరావు, తూర్పు సిటీ ఆటో వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.రూబేను కుమార్, రాజరాజేశ్వరి పేట ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వై.రమణబాబు, పడగల గణేష్ (చిన్నా), ఆటో వర్కర్స్ యూనియన్ నగర నాయకులు పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న ఆటో కార్మికులు

వారోత్సవాల్లో విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - గంపలగూడెం : 57వ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా రెండో రోజైనా శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు పెనుగొలను గంపలగూడెం గ్రంథాలయాల శాఖ అధికారులు శ్రీలత, నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలైన వారికి ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు. జడ్‌పిహెచ్‌ఎస్ పిఇటి నాయక్, జడ్‌పిహెచ్ గర్ల్స్ పిఇటిలను న్యాయ నిర్ణయితలుగా వ్యవహరించారు. సాయంత్రం సాహితి కార్యక్రమంలో భాగంగా బత్తుల బ్రహ్మయ్య 'తెలుగు సాహిత్యంలో జాషువా పద్య పరిమళం' అంశంపై జాషువా సమాజంలో తను ఎదుర్కొంటున్న సంఘట నలపై కవిత రూపంలో, పద్య రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారిణి ఆలేటి ప్రభ పాల్గొన్నారు. **మైలవరం :** గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని ఉమ్మడి కృష్ణాజిల్లా లైబ్రరీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ టి సాంబశివరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. బాయ్స్ హై స్కూల్ పి ఈ టి రవికుమార్, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు. **విజయవాడ :** గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరి నాగభూషణం యస్.ఆర్ రంగనాథన్ చిత్ర పటాలకు నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి పి.సంపత్ కుమార్ , టీచర్స్ యం. శిరీష, జె. హెప్సీ, యం. అనురాధ, పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిత్త రంజన్ గ్రేడ్-2 శాఖ గ్రంథాలయం సత్య నారాయణ పురంలో సంపత్ కుమార్ గ్రంథాలయ ఉద్యమ ప్రముఖులు గురించి మాట్లాడారు. ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో నాగభూషణం, రంగనాథన్ చిత్రపటాలకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అమరావతి బోట్ క్లబ్ సిఇఒ కాకాని తరుణ్ పాల్గొన్నారు. గుమ్మ సాంబశివరావు, బొడ్డపాటి చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కేశవరావు మాట్లాడారు. గ్రంథాలయ అధికారి కె.రమాదేవి, సిబ్బంది, విద్యార్థులు పాల్గొని అతిథులను సన్మానించారు. అనంతరం ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి.నాగవాణి, మాదకద్రవ్యాల నిరోధం గురించి విద్యార్థులకు సలహాలు, సూచనలిచ్చారు. అనంతరం వివిధ పాఠశాలల విద్యార్థులకు డిబేట్ నిర్వహించారు.


విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో వారోత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

విజయవాడ : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా విజయవాడ రామ్మోహన్ గ్రంథాలయంలో ప్రముఖ సాహిత్య సాంస్కతిక సమాజ సేవకులు తొండపు హనుమంతరావుకు (వ్యాపారవేత్త వాకర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు), జి.వి.రామారావు, (పారిశ్రామికవేత్త, మాజీ రోటరీ జిల్లా గవర్నర్)ను సన్మానించినట్లు గ్రంథాలయ కమిటీ తెలిపింది. ఈ సన్మాన సభకు ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, మాజీ ఉపసభాపతి ప్రపంచ తెలుగు రచయితల సంఘ గౌరవాధ్యక్షులు, ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్ విచ్చేసి సన్మాన గ్రహీతలను సత్కరించారు. ఈ సన్మాన సభకు గ్రంథాలయ అధ్యక్షులు చింతలపూడి కోటేశ్వరరావు అధ్యక్షత వహించి స్వాగత ఉపన్యాసం చేశారు. సన్మాన గ్రహీతలనుద్దేశించి కమిటీ సభ్యులు కోట కృష్ణ భగవాన్, చిగురుపాటి నరేష్ మాట్లాడారు. గ్రంథాలయ కమిటీ కార్యదర్శి వేములపల్లి కేశవరావు, వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీ ఉపాధ్యక్షులు దమ్మాల రామచంద్రరావు, సహాయ కార్యదర్శి తంగిరాల రఘురాం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. **నందిగామ :** విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పాటల పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి మస్తాన్ వలీ, టీచర్ షర్మిల పాల్గొన్నారు. **జగ్గయ్యపేట :** కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 3వ రోజు శనివారం పట్టణంలోని గాంధీ పార్క్‌లో జూనియర్, సీనియర్ విద్యార్థులకు గన్ని బ్యాగ్ పోటీ నిర్వహించారు. ఈ పోటీలో ప్రభుత్వా, ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు సుమారు 90 మంది పాల్గొన్నారు.

జీ ఛానల్‌లో నేడు కొత్త సినిమా ప్రసారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఈ నెల 17న జీ తెలుగు ఛానల్‌లో కొత్త సినిమాల ప్రసారం కానుందని, ఛానల్ ప్రతినిధి ఎం.రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వినోదం, విజ్ఞానంతో పాటు ప్రేక్షకుల కోసం కొత్త సినిమాలను కూడా ప్రసారం చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు ప్రముఖ హీరో నితిన్ నటించిన ఆయ్ సినిమా ప్రసారం కానుందని తెలిపారు.

క్రీడాకారులకు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఎం.జి.మోటార్స్ ఆధ్వర్యంలోని ఎం.జి.విండర్స్ సంస్థ ఒలింపిక్ పతక విజేతలకు ఘన సత్కారం నిర్వహించినట్లు సంస్థ ఇన్చార్జి రాజీవ్ చవా తెలిపారు. నగరంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒలింపిక్ మెడలిస్ట్‌లు జావెలిన్ త్రో, పిస్టల్ అండ్ రిఫెల్, షూటింగ్, రెస్లింగ్, హాకీ విజేతలను సత్కరించినట్లు తెలిపారు. రానున్న కాలంలో మరిత మందిని క్రీడా రంగంలో ప్రోత్సహించనున్నట్లు తెలిపారు.

కోలాహలంగా వన సమారాధన

ప్రజాశక్తి - గంపలగూడెం : ఊటుక రీరు సిద్ధార్థ విద్యాలయం ఆధ్వర్యంలో కొనసామారాధన జరిగినట్లు ఆ పాఠశాల డైరెక్టర్ చెరుకూరి కృష్ణారావు తెలిపారు. సమీపాన ఉన్న ఒక మామిడి తోటలో వన సమారాధన కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఆటపాటలతో కడిపినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది యాజమాన్యం పాల్గొన్నారు.

గొల్లపూడిలో : గొల్లపూడి గ్రామంలో ఉన్న వివేకానంద విద్యాలయ విద్యార్థులు వన సమారాధన ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆటపాటలు నిర్వహించుకొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బైరెడ్డి సీతారామరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ మద్యం స్వాధీనం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట ఎక్సైజ్ సిఐ గురవయ్య ఆధ్వర్యంలో జగ్గయ్యపేట మండలం, జగ్గయ్యపేట పట్టణంలో అక్రమ మద్యం విక్రయితలపై శుక్రవారం రాత్రి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బలుసుపాడు గ్రామానికి చెందిన అమ్మానబోయిన వెంకటేశ్వర్లు నుండి 40 తెలంగాణా మద్యం బాటిల్స్, జగ్గయ్యపేట పట్నానికి చెందిన ఉప్పు వెంకటరవు నుండి 15 తెలంగాణ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్టు సిఐ తెలిపారు. ఈ దాడుల్లో జగ్గయ్యపేట ఎక్సైజ్ ఎస్ఐ, స్టేట్ టాస్క్ ఫోర్స్ సిబ్బంది, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అక్షరాస్యులుగా తీర్చిదిద్దటమే లక్ష్యం

ప్రజాశక్తి - మైలవరం : నిరక్షరాస్యులను అక్షరాసులుగా తీర్చిదిద్దటమే ఉల్లాస్ కార్యక్రమం లక్ష్యమని ఎంపిడిఒ పి.అనురాధ పేర్కొన్నారు. స్థానిక ఎంపిడిఒ కార్యాల యంలో శనివారం ఉల్లాస్ కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని నిరక్షరాస్యులను గుర్తించాలన్నారు. వెలుగు నుండి ఒక టీచర్ ని ఎంపిక చేసి పదిమంది నిరక్షరాశులను ఒక టీం గా ఏర్పాటు చేసుకొని ఆరు నెలల పాటు వారికి చదువు నేర్పాలన్నారు. అడల్ట్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి జి ప్రసాద్ రావు, ఈవోపీఆర్డీ, ఏపీఎం, అంగన్వాడి సూపర్వైజర్లు, ఉల్లస్ టీచర్లు పాల్గొన్నారు.

ఆర్‌అండ్‌బి రహదారుల మరమ్మతులకు రూ.5.17 కోట్లు

ప్రజాశక్తి - అవనిగడ్డ : అవనిగడ్డ నియోజకవర్గంలోని ఆర్‌అండ్‌బి రోడ్ల మరమ్మతులకు రూ.5.17 కోట్లు మంజూరైనట్లు అవనిగడ్డ ఎంఎల్‌ఎ మండలి బుద్ధ ప్రసాద్ తెలిపారు. శనివారం అవనిగడ్డలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రధాన రహదారులను గుంతల రహితంగా మార్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల కేంద్రం, దళితవాడలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం తెలుగుయువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) కూడా ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద ఆదేశాలు మేరకు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె.విజయబాబు ఆశీస్సులతో ఈ కార్యక్రమం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి వసంత యువసేన నాయకులు మాతంగి రామారావు, అచ్చియ్య, చాట్ల బాబూరావు, కృష్ణ, రమేష్, ఏసు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు పనిముట్లు పంపిణీ

ప్రజాశక్తి - గన్నవరం : దేశానికి వెన్నుముక వంటి రైతులను గౌరవించడం మనందరి బాధ్యతగా గుర్తించాలని గన్నవరం గ్రామ సర్పంచ్ నిడమర్తి సౌజన్య తెలిపారు. స్థానిక గొడపేట రామాలయంలో శనివారం శ్రీపరంజ్యోతి అమ్మ భగవాన్ సేవా సమితి ఆధ్వర్యంలో రైతులకు పారా, తట్ట, తువాలు, పండ్లు పంపిణీ చేశారు.

ఫిషర్‌మెన్ సొసైటీ అధ్యక్షుడిగా గోవిందరాజు

ప్రజాశక్తి - గుడ్లవల్లేరు : పోలీస్ పహారా మధ్య విన్నకోట ఫిషర్ మెన్ సొసైటీ ఎన్నికలు శనివారం జరిగాయి. సొసైటీ అధ్యక్షునిగా ముత్యాల గోవిందరాజు, సెక్రటరీగా వారా పోతురాజు, వైస్ ప్రెసిడెంట్‌గా తోట పానకాలరావు, డైరెక్టర్లుగా పాలి కన్నయ్య వారా నమ్మయ్య, గంజి రాఘవులను సభ్యులు ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ప్రతిభ వ్యవహరించారు.

ఎస్‌సి, ఎస్‌టి చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - నందిగామ : రంగాపురం గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి చట్టాలపై జిల్లా సిఐడి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. సదస్సులో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి, ఎస్‌టి రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ కురగంటి రాంబాబు పాల్గొన్నారు. రాంబాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల చట్టాలు గురించి అవగాహన కల్పించారు. షెడ్యూల్ తెగల హక్కులు మరియు చట్టాల పై వివరణ ఇచ్చారు. సెక్షన్ 3పై అవగాహన కల్పించారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - విస్సన్నపేట : సైబర్ నేరాలపై వచ్చే బెదిరింపుల నిరోధించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనధికారిక లింకులను తెరవద్దని అపరిచిత వ్యక్తులకు సంబంధిత వ్యక్తిగత సమాచారాన్ని తెలిపొద్దని అనుమా నాస్పద కాల్స్ లేదా డబ్బులకు సంబంధించిన బ్యాంకు లావాదేవీలు ఏమైనా తారస పడితే వెంటనే పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.

ఆంగ్ల భాషపై పట్టుకు కృషి చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్ : జిల్లాలో విద్యార్థులందరూ ఆంగ్ల భాషపై పట్టు సాధించేలా ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత ఉందని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ పేర్కొన్నారు. శనివారం ఉదయం మచిలీపట్నంలోని కృష్ణ విశ్వవిద్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అకాడమీ బ్లాక్లోని ఆడిటోరియంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న 400 మంది ఆంగ్ల ఉపాధ్యాయులకు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులకు సులభంగా సాధారణంగా అర్థమయ్యే రీతిలో ఆంగ్ల భాష, వ్యాకరణం ఎలా బోధించాలని అనే విషయంపై ప్రేరణాత్మక సందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో పిల్లలు ఎదగాలంటే ఆంగ్ల భాష ఎంతో కీలకమన్నారు. తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివానని తనకు కూడా ఆంగ్ల భాష మినహా అన్నింటిలో మంచి మార్కులు వచ్చినప్పటికీ ఆంగ్ల భాషలో మాత్రం 83 శాతమే మార్కులు వచ్చేవని గుర్తు చేసుకున్నారు. తాను ఐఎఎస్ కావాలని కలలు కన్నానని ఇందుకోసం ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఇంటర్లో 4 నెలలు చాలా కష్టపడ్డానన్నారు. జిల్లా విద్యాధికారి పివి.జె.రామారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎంతో విలువైన 3 గంటల సమయాన్ని ఉపాధ్యాయుల కోసం కేటాయించారని, విద్యార్థులకు చిన్నతనం నుంచే ఆంగ్లం భాష బాగా నేర్పిస్తే విశ్వ విద్యార్థి అవుతారని తెలిపారు. అనంతరం కృష్ణ విశ్వవిద్యాలయం రెక్టార్, ప్రిన్సిపాల్, డిఇఒలు కలిసి జిల్లా కలెక్టర్‌ను శాలువాలు, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం రెక్టార్ ప్రొఫెసర్ బసవేశ్వర రావు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్. ఉష, జిల్లా విద్యాధికారి రామారావు, ఇంజనీరు బసవేశ్వర బాబు, పలువురు ఎంఈఓలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

19 జరిగే ధర్నాను జయప్రదం చేయండి

వామపక్ష నేతలు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

ప్రజాశక్తి - విజయవాడ : వేల కోట్ల రూపాయల విద్యుత్ భారాలతో పాటు ఉరితాళ్లుగా తయారయిన స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని కోరుతూ వామపక్షాల ఆధ్వర్యంలో 19న ధర్నా చౌక్‌లో ధర్నా నిర్వహిస్తున్నట్లు వామపక్ష నేతలు పిలుపునిచ్చారు. శనివారం హనుమాన్ పేట దాసరిభవన్‌లో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ మాట్లాడుతూ ట్రూ అప్ (సర్దుబాటు) ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై రూ.17 వేల కోట్ల విద్యుత్ భారాన్ని కూటమి ప్రభుత్వం మోపుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు ఉరితాళ్లుగా కాబోతున్నాయని అన్నారు. ఒక్కొక్క స్మార్ట్ మీటర్ గృహ వినియోగదారులకు రూ.13 వేలు, కమర్షియల్‌గా రూ.30 వేలు భారం వినియోగదారులే చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తమను గెలిపించినట్లయితే విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, ఇంకా తగ్గిస్తామని చెప్పి, ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం మాట తప్పి, విద్యుత్ ఛార్జీలను పెద్దఎత్తున పెంచేసి, ప్రజలను మోసగించిందని దుయ్యబట్టారు. రూ. 17 వేల కోట్ల విద్యుత్ భారాలతో పాటు స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తున్నట్లు ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సిఎంచంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా జరిగే ధర్నాను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అధిక ధరలకు మార్కెట్‌లో కరెంట్ కొనుగోలు చేస్తుందన్నారు. ఈ భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ) నాయకులు పోలారి, ఎస్‌యుసిఐ నాయకుల సుధీర్ , ఎంసిపిఐ (యు) నాయకులు సలీం, మాట్లాడారు. సిపిఐ నగర సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, సిపిఎం నాయకులు బోయ సత్తిబాబు, తుపాకుల రమణ తదితరులు పాల్గొన్నారు.

పలుచోట్ల గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-చల్లపల్లి (మొవ్వ) : మొవ్వ శాఖ గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్రాంత గ్రేడ్ 1తెలుగు పండితులు చింత లపాటి పూర్ణ చంద్రరావు గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ముఖ్యుల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలను గ్రంథాలయ అధికారిని టి. కృష్ణ కుమారి పర్యవేక్షించారు. **గుడ్లవల్లేరు :** జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక గ్రేటు2 రేఖ గ్రంథాలయం వద్ద శనివారం మాతృభాష ప్రాముఖ్యత అనే అంశంపై విద్యార్థులకు వక్తృ పోటీలు నిర్వహించారు. ప్రకృతి మార్పులు దాని పర్యావరణాలు అనే అంశంపై పాలిటెక్నిక్ విద్యార్థులకు వ్యాచార చలం పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని డి వాణి తెలిపారు. **ఉంగుటూరు :** జాతీయ గ్రంథాలయ సంస్థ కృష్ణాజిల్లా కార్యదర్శి వేములపల్లి రవికుమార్ ఆత్కూరు గ్రంథాలయాన్ని సందర్శించారు. అనంతరం రవికుమార్ మాట్లాడుతూ వావిలాల గోపాలకృష్ణయ్య, పాతూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్యలాంటి వారు చేసిన ఉద్యమం ఫలితంగా గ్రంథాలయాలు స్థాపించినట్లు తెలిపారు.. ఆత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు పండిట్ రాజు, ఉపాధ్యాయులు బాలకృష్ణ, రాజశేఖర్, గ్రంథాలయ అధికారి బి వి కష్టారావు విద్యర్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. **కంకిపాడు :** కంకిపాడు శాఖ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య, పాతూరు నాగభూషణం, ఎస్సార్ రంగనాథం చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు.ఉపాధ్యాయురాలు ఎస్ సరిత, బి మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు. **పమిడిముక్కల :** గ్రంథాలయాలు నడిచే దేవాలయాలని ఉయ్యూరు కెసిపి షుగర్ ఫ్యాక్టరీ మేనేజర్ పున్నారావు అన్నారు. మండలంలోని అగ్నిపర్ గ్రంథాలయంలో అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే మేడూరు, కపిలేశ్వరపురంలలో జరిగిన కార్యక్రమాల్లో గురజాడ షరీఫ్, బొబ్బ లావణ్య, ప్రదీప్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **అవనిగడ్డ :** కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా అవనిగడ్డలోని ప్రథమ శ్రేణి శాఖ గ్రంథాలయంలో ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు డాక్టర్ ఎంఎస్ఆర్ రంగనాథ్, పాతూరి నాగభూషణం అయ్యంకి వెంకట రమణయ్యకు నివాళులర్పించారు. అనంతరం సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ అన్నపరెడ్డి పిచ్చయ్య, అతిథులుగా ఎస్‌బిఐ విశ్రాంత అధికారి రాజులపాటి ప్రసాద్ పోస్ట్‌మాస్టర్ సింహాద్రి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

సిసి రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి- కోదూరు : గ్రామీణ ప్రాంత అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమని కోదూరు మండల టిడిపి అధ్యక్షులు బండే శ్రీనివాసరావు అన్నారు. శనివారం కోదూరు శివారు నరసింహాపురం గ్రామంలో ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డును కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు ఉల్లిశేషగిరిరావు, వేములపల్లి శ్రీకృష్ణ, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, వేములపల్లి రాజేష్, యలవర్తి వెంకటేశ్వరరావు, పిల్లి మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీల భారాన్ని నిరసిస్తూ ధర్నా

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీల పేరుతో ప్రజలపై రూ.17 వేల కోట్ల భారం వేయడాన్ని నిరసిస్తూ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర పిలుపులో భాగంగా విజయవాడ గాంధీనగర్ ఎమ్మార్వో కార్యాలయం వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. న్యూడెమోక్రసీ నగర కార్యదర్శి ఎం.రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెరగటంతో నిత్యావసర సరుకుల ధరలు ఆకాశానికి అంటాయి. ఈ ఛార్జీలను ప్రజలు 2026 వరకు భరించాల్సి ఉంటుందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ట్రూ అప్ ఛార్జీలను ప్రజలపై భారం వేసే ఆలోచన విరమించాలని, స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షుడు కె.వి.రమణ, ఉపాధ్యక్షుడు షేక్ మీరావలి, కనకరావు, శ్రీను షేక్ బాజీ, బ్రహ్మయ్య, సుబ్బారావు, వైట్ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌సి, ఎస్‌టిలకు హక్కులు కల్పించిన రాజ్యాంగం

ప్రజాశక్తి - వీరులపాడు : గిరిజనులపై దళితులపై భూస్వామి పెత్తందారి వర్గాలు దాడులు చేస్తూ వారిని అంటరానివారిగా గుర్తించే పరిస్థితుల నుంచి గిరిజన యువకులకు విద్య, వైద్య రంగాల్లో అవకాశం కల్పించింది రాజ్యాంగమేనని సిఐడి అడిషనల్ ఎస్పీ దేవరకొండ ప్రసాద్ పేర్కొన్నారు. వారిని హక్కులు చట్టాలు వల్లే అభివృద్ధిలో చెందుతున్నారని భారత రాజ్యాంగం వల్ల వారి హక్కులు ప్రభుత్వాలు కల్పించాయని తెలిపారు. జుజ్జూరు మండల కేంద్రంలో రంగాపురం గ్రామంలో ఎస్‌సి, ఎస్‌టి చట్టాలపై శనివారం ఉదయం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీలకు భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగపరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పిలుపునిచ్చారు. వీరులపాడు మండలం రంగాపురం తండాలో శనివారం ఎస్‌సి, ఎస్‌టి హక్కులపై సిఐడి ఆధ్వర్యంలో తండావాసులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులకు మొదటి బడి అంగన్వాడీనే : సర్పంచ్

ప్రజాశక్తి - గన్నవరం : విద్యార్థులకు మొదటి బడి అంగన్‌వాడీ కేంద్రమని సర్పంచ్ నిడమర్తి సౌజన్య అన్నారు.శనివారం ఉదయం గన్నవరం గ్రామ పంచాయతీ పరిధిలోని రామ్ నగర్ అంగన్వాడీ కేంద్రాన్ని ఆమె సందర్శించారు.ఈ సందర్భంగా సౌజన్య మాట్లాడుతూ నేటి సమాజంలో విద్యార్థులకు మొదటి బడి అంగన్‌వాడి కేంద్రమని, శిశువులకు అ, ఆ, ఇ, ఈ, లు మొదటి పలుకులు నేర్పుతున్నటువంటి బడి అంగన్వాడీ అని అన్నారు. పౌష్టిక ఆహార పదార్థాలు సక్రమంగా వారికి అందజేయాలని ఆమె సూచించారు.

కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేక విద్య

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నంలోని పిఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల కు ప్రత్యేక విద్య ద్వారా నాణ్యమైన బోధన అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ మహమ్మద్ ఆసిఫ్ హుస్సేన్ తెలిపారు. విద్యాలయంలోని ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు ప్రత్యేక విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. స్పీచ్ థెరపీ,బిహేవియరల్ థెరపి లను అందించి వారిని సాధారణ తరగతి గదిలో సమ్మిళిత విద్యలో ముందుకు సాగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రత్యేక విద్య ఉపాధ్యాయుడిని నియమించి విద్యార్థులకు తర్ఫీదు నిస్తున్నట్లు వివరించారు. నగదు లెక్కలు, బిల్డింగ్ బ్లాక్స్ పజిల్ మేకింగ్, రంగుల గుర్తింపు, చిత్రాల గుర్తింపు తదితర బోధన పద్ధతులు ద్వారా విజ్ఞానాన్ని పెంపొందిస్తున్నట్లు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలని 104 సిబ్బంది వినతి

ప్రజాశక్తి - అవనిగడ్డ : తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని గ్రామ సర్పంచ్‌కి 104 ఉద్యోగులు వినతి పత్రం అందించారు. గ్రామీణులకు వైద్య సేవలు అందిస్తున్న 104 వాహనంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం అవనిగడ్డ సర్పంచ్ గోరుముచ్చు ఉమకు వినతి పత్రం అందజేశారు 104 డ్రైవర్ నాంచారయ్య డిఇఒ స్వాతి సర్పంచ్‌ని కలిసి ప్రభుత్వం నుండి అరబిందో కంపెనీకి 104ను అప్పగించడం ద్వారా తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తక్షణమే తమ సమస్యలు పరిష్కరించి తమకు రావాల్సిన బకాయిలను అరబిందో కంపెనీ ద్వారా ఇప్పించాలని ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా కోరారు. 14వ తారీకు నుండి చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శనివారం సర్పంచ్‌కి వినతిపత్రం అందజేశారు.

ఐకాన్ పబ్లిక్ స్కూల్‌కు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : నగరంలోని ఐకాన్ పబ్లిక్ స్కూల్‌కు ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించిందని స్కూల్ చైర్మన్ కె.రాజేంద్ర తెలిపారు. సీతారాంపురంలోని పాఠశాల ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నవంబర్ 16న సాయంత్రం మూడు గంటల నుండి 400 మంది విద్యార్థులు 28 రాష్ట్రాలకు సంబంధించిన సాంప్రదాయ జానపద నృత్యంను ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ఏషియన్ వరల్డ్ రికార్డ్ వారి సమక్షంలో 40 సెకండ్లలో ఐకాన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు భారతదేశ పటం ఆకారంలో ఏర్పడి రికార్డును బద్దలు కొట్టరన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సర్టిఫికెట్ అందచేశారు. ఈ మహోన్నత కార్యక్రమానికి విశిష్ట అతిథిగా సౌత్ సెంట్రల్ రైల్వేలో విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ నరేంద్ర ఆనంద్ రావు పాటిల్ , ముఖ్య అతిథిగా జాయింట్ సెక్రెటరీ టు గవర్నర్, జె.సూర్య ప్రకాష్ (రాజ్ భవన్, విజయవాడ) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఐకాన్ విద్యాసంస్థల అధినేత కె రాజేంద్ర, డైరెక్టర్ యడ్ల పార్థసారధి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్కేటింగ్ పోటీలకు కెబిఎన్ విద్యార్థి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇటీవల కాకినాడలో జరిగిన రాష్ట్రస్థాయి రోలర్స్కేటింగ్‌లో కేబిఎన్ కళాశాల విద్యార్థి సిహెచ్.రత్నరాజ్ 500 మీటర్ల స్కేటింగ్ పోటీలో గోల్డ్ మెడల్, మూడువేల మీటర్ల స్కేటింగ్ పోటీలో మరొక గోల్డ్ మెడల్ సాధించినట్లు ఎస్‌కెపివివి హిందూ హైస్కూల్స్ కమిటీ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి.నారాయణరావు తెలిపారు. ఈ సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థి రత్నరాజ్‌కు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ ఈనెల 26 నుంచి బెల్గాం కర్ణాటకలో జరగబోయే జాతీయస్థాయి రోలర్ స్కేటింగ్‌కి ఆంధ్రప్రదేశ్ తరఫున తమ కళాశాల విద్యార్థి ఎంపిక కావడం ఎంతో గర్వకారణమని తెలిపారు.

ఎన్నికైన కోదండ రామాలయం నూతన కమిటీ సభ్యులు

కోదండ రామాలయ కమిటీ అధ్యక్షులుగా జింకా చక్రధర్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక భవానీపురం హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని కోదండ రామా లయం దేవ స్థానం కమిటీ నూతన అధ్య క్షుడుగా జింకా చక్ర ధర్ ఎన్నికయ్యారు. శని వారం సాయంత్రం జరిగిన సర్వ సభ్యసమావేశంలో శ్రీ శివరామ భక్త మండలి, కోదండ రామాలయం, హెచ్.బి. కాలనీ, భవానీపురం నూతన కార్యవర్గాన్ని వచ్చే రెండు సంవత్స రాలకు ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా జింకా చక్రధర్, కార్యదర్శిగా పోలు సాంబశివరావు, కోశాధి కారిగా గుగ్గిలం సుబ్రమణ్య గుప్తా, ఉపాధ్యక్షులుగా సోము రమేష్, కూరపాటి రమేష్ ,గ్రంధి రాము, సహాయ కార్యద ర్శులుగా కందిబండ ఉపేంద్ర గుప్తా, బచ్చు బ్రహ్మం, చిట్టూరి అశోక్ పిచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా కంకిపాటి నాగేశ్వర రావు, పరిమి దుర్గాభవాని, కిషోర్ కుమార్, టి.కుమారస్వామి, కందెపు మురళీకష్ణ, అరవింద స్టీల్స్ కోటేశ్వరరావు, టి.విజయకుమర్‌లు ఎన్నికయ్యారు. దేవాల యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సమాజహితమైన మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు, ఇంకా దాతల సహకారంతో దేవాలయ అభివద్ధితో పాటు రాజగోపుర నిర్మాణం చేపట్టనున్నట్లు అధ్యక్షులు చక్రధర్ పేర్కొన్నారు. నూతన సభ్యులు దేవాలయ అభివద్ధికి పాటుబడాలని కోరారు.

ధరాఘాతం...జనాగ్రహం...

'ఏమి కొనేట్టు లేదు...ఏమి తినేట్టు లేదు...నాగులో నాగన్న' అన్నట్లు ధరలు ధరువేస్తున్నాయి. తగ్గేది లేకపోగా... ఏ నెలకానెల పైపైకి ఎగబాకుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరల దగ్గర నుంచి నూనెలు, ఉల్లిపాయి, బియ్యం, ఉప్పు, పప్పు, విద్యుత్ ఛార్జీలు...ఇలా ప్రతి ఒక్కటీ ఆకాశాన్నంటేటట్లుగా ఉన్నాయి. కూరగాయల ద్రవ్యోల్బణం సెప్టెంబర్‌లో 36 శాతం కాగా, అక్టోబర్‌లో 42 శాతానికి ఎగబాకినట్లు కేంద్ర ప్రభుత్వ అధికారిక లెక్కలు విధితం చేస్తున్నాయి. వంట నూనెల ధరలు గడిచిన రెండేళ్లలో ఎన్నడూ లేనంతగా రూ.9.5 శాతం పెరిగాయి. రెండు నెలల్లోనే పామాయిల్ లీటర్ రూ. 40, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ. 45 పెరిగాయి. కిలో ఒక్కింటికి బియ్యం రూ.65, శనగనూనె (విజయ్) రూ.150, ఫ్రీడమ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.135, పామాయిల్ రూ.135, ఉల్లిపాయలు రూ.70, పెద్దఉల్లి కొత్త పాయలు రూ.55, శనగపిండి రూ.120, కందిపప్పు (నాగపూర్) రూ.160, మినప పప్పు రూ.120, చాయమినప గుళ్ల రూ.130, పుట్నాలు (శనగపప్పు) రూ.120 ఇలా ప్రతి ఒక్క సరుకు ధర పెరిగిపోతూనే ఉంది. ఇవి చాలవన్నట్లు ట్రూ అప్ ఛార్జీల పేరుతో రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారం రూ.17 వేల కోట్లు విద్యుత్ భారం మోపుతున్నారు. ప్రతి యూనిట్‌కు రూ. 80 పైసల నుంచి రెండు రూపాయలు అదనపు భారం వేస్తున్నారు. వీటితోపాటు ఒక్కొక్క స్మార్ట్ మీటర్ (గృహాలకు) రూ.13 వేలు, కమర్షియల్‌కు రూ.30 వేలు చొప్పున కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇప్పటికే వీటిని ప్రభుత్వ కార్యాలయాలు, కమర్షియల్ షాపింగ్ మాల్స్‌కు విజయవాడ నగరంలో వీటిని బిగిస్తున్నారు. మరొక వైపున ఇసుక అందుబాటులో లేకుండా పోయింది. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ పనులు మందకొడిగా నడుస్తున్నాయి. భవన నిర్మాణాలకు అనుబంధంగా ఉన్న వివిధ రకాల వస్తువుల

అమ్మకాలు మార్కెట్ కూడా మందకొడిగా నడుస్తున్నాయి. దీంతో ఉమ్మడి కృష్ణాజిల్లాలోని లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పనులు లేకుండా పోతున్నాయి.

ఇటువంటి నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, వేల కోట్ల విద్యుత్ చార్జీల భారాన్ని, స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8 నుంచి 14 వరకు 'ప్రజాపోరు' కార్యక్రమాన్ని సిపిఎం ఉమ్మడి కృష్ణాజిల్లాలో ప్రజాగొంతుకై పెద్ద ఎత్తున నిర్వహించింది. విజయవాడ, మచిలీపట్నం నగరపాలక సంస్థలను కలుపుకొని ఉమ్మడి జిల్లాలోని 48 మండలాల్లో వివిధ రూపాల్లో గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో వివిధ రూపాల్లో విస్తృతంగా ఆపార్టీ ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లింది. 14న ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల కలెక్టరేట్ల వద్ద, మండల కేంద్రాల్లో ధర్నాలు, వివిధ రూపాల్లో నిరసనలు తెలిపారు. ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు, చిగురుపాటి బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, నగర నాయకులు పాల్గొన్నారు. కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు ప్రజలపై మోపుతున్న భారాలు, గత ఎన్నికల్లో ఆపార్టీలు ఇచ్చిన హామీల అమలు తీరుపై నాయకులు ధ్వజమెత్తారు. ధరలు తగ్గాలన్నా...ప్రజాజీవితాలు బాగుపడాలన్నా పోరాటాలే మార్గమని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజాపోరు కార్యక్రమంలో భాగంగానే సిపిఎం విజయవాడ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎం.బి.వి.కె లో "ప్రజాచైతన్య సభ" ఈ నెల 11న నిర్వహించారు. ఈ సభలో ఆపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు ముఖ్యవక్తలుగా పాల్గొని, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడారు. ధరలను అదుపు చేయడంలో, నిరుద్యోగాన్ని నియంత్రించడలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా వైఫల్యం చెందాయని నాయకులు ఈ సభలో ధ్వజమెత్తారు.కరపత్రాలు, గ్రూపు మీటింగ్‌లు, ఇంటింటికి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించి, కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, ధరలు, విద్యుత్ ఛార్జీలు, నిరుద్యోగ సమస్య తదితర అంశాలపై పెద్ద ఎత్తున ప్రజల్లోకి ఆపార్టీ ప్రచారాన్ని నిర్వహించి, ప్రజాగొంతుకై నిలిచింది.

- విహెచ్ఆర్

మలబార్‌లో ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : నగరంలోని మలబార్ షోరూంలో శనివారం ఆర్టిస్ట్రీ బ్రాండెడ్ జ్యుయలరీ ప్రదర్శన ప్రారంభమైంది. ఎం.జీ.రోడ్డులోని షోరూంలో ఇన్నర్ వీల్ హరినీ చౌదరి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల కోసం రానున్న పండుగలు, శుభకార్యాల కోసం ఆభరణాలను అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రదర్శన నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా షోరూం

నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. మలబార్ షోరూం హెడ్ ఎం.అర్జున్ మాట్లాడుతూ ప్రతి సమత్సరం తాము నిర్వహించే ఈ ప్రదర్శనకు మంచి ఆదరణ వస్తుంది అన్నారు. బంగారు ఆభరణాల తరుగుపై 25శాతం వరకు రాయితీ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

టిడ్కో ఇళ్ల లబ్ధిదారులను ఆదుకోవాలి

అసెంబ్లీలో ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : టిడ్కో ఇళ్ల లబ్ధిదారులు వరదల వల్ల చాలా నష్టపోయారని వారిని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని జగ్గయ్యపేట ఎంఎల్ఎ శ్రీరాం తాతయ్య కోరారు. సెప్టెంబర్‌లో వచ్చిన వరదల వల్ల జగ్గయ్యపేట నియోజకవర్గంలో మున్నేరు, పాలేరు వరదకు పంట పొలాలు దెబ్బతిని ఇసుక మేటలు వేయటం, ఒండ్రు కొట్టుకుపోయింది. ఇసుక మేటలు తీయాలన్నా, ఒండ్రు మట్టిని తీసివేయాలన్నా రైతులకు చాలా ఖర్చుతో కూడుకున్న పని అని ఎంజిఎన్‌ఆర్ఈజిఎస్‌లో చేర్చి ఇసుక మేట్లను, ఒండ్రు కొట్టుకుపోయిన వాటిని పూర్తి చేయించాలని కోరారు, దీనికి సమాధానంగా మంత్రి స్పందిస్తూ కచ్చితంగా అమలయ్యేలా చూస్తామని సమాధానం ఇచ్చారు.

వీధి కుక్కల దాడులపై స్పందించాలి

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : జగ్గయ్యపేట నియోజకవర్గంలో వీధి కుక్కలు పిచ్చి పట్టి చిన్నారులపై విపరీతంగా దాడులు చేస్తున్నాయని జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్ అన్నారు. శనివారం జగ్గయ్యపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వీధి కుక్కల దాడిలో గాయాలపాలైన చిన్నారులను అయన వైసీపీ జగ్గయ్యపేట పట్టణ మాజీ అధ్యక్షులు చౌడవరపు జగదీష్‌తో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ఇటీవల వీధి కుక్కల దాడిలో పెనుగంచిప్రోలు గ్రామంలో ఒక చిన్నారి మృతి చెందిన విషయాన్ని గుర్తు చేశారు. ఎంఎల్ఎ చొరవ తీసుకోని చర్యలు చేపట్టాలని లేని యడల వైసిపి ఆధ్వర్యంలో హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు.

అనాథ బాలలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఐడియాస్ సేవా సంస్థలో ఆశ్రయం పొందుతున్న అనాథ బాలలకు నగరపంచాయతీ కమిషనర్ జి.లోవరాజు శనివారం ఆర్థికసాయం అందజేశారు. బాలల విద్యాభ్యాసం, పుస్తకాల కొనుగోలు, దుస్తుల నిమిత్తం ఏడుగురికి ఈ ఆర్థికసాయాన్ని అందించారు. 28 సంవత్సరాలుగా ఐడియాస్ సేవా సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలను కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐడియాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి, కోఆర్డినేటర్ బుడుపుల పండు వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

26న ఆర్‌డిఒ కార్యాలయం ముట్టడి: రైతుసంఘం

ప్రజాశక్తి - తిరువూరు : కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు అనుసరిస్తూ కార్పొ రేట్ శక్తులకు కొమ్ము కాస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ నెల 26న ఆర్డీవో కార్యాలయాన్ని ముట్టడించనున్నట్లు రైతుసంఘ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.నాగేశ్వరరెడ్డి తెలిపారు. శనివారం తిరువూరు సుందరయ్య భవనంలో రైతుసంఘాలు, కౌలు రైతుసం ఘాలు, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర

లేకుండా పోయిందని, కార్మికుల సంక్షేమాన్ని కాలరాస్తూ కేంద్రం నల్లచట్టాలను ప్రవేశపెట్టిందని విమర్శించారు. ఈ నెల 26న జరిగే ఆర్‌డిఒ కార్యాలయాల ముట్టడి కార్యక్రమంలో కార్మికులు, కర్షకులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో లాయర్ అసోసియేషన్ (ఐలు) నాయకులు మేకల నాగేంద్ర ప్రసాద్, సిఐటియు మండల కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, నాయకులు ఎస్‌వి.భద్రం, పి.శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి సాంబారు వెంక టేశ్వర్లు, ఎఐటియుసి నాయ కులు షేక్. సుభాని, నగుల్ మీరా ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

జాతీయ పోటీలకు కెవిఆర్ విద్యార్థి

ప్రజాశక్తి - నందిగామ : జిల్లా నందిగామ అఖిలభారత అంతర విశ్వవిద్యాలయాల క్రాస్ కంట్రీ పోటీల్లో కెవిఆర్ కళాశాల విద్యార్థి నాగ పవన్ కుమార్ మంగళూరు యూనివర్సిటీ బెంగళూరులోని ఈ నెల 18 నుంచి 20 వరకు జరిగే క్రాస్ కంట్రీ పోటీలకు నందిగామ కె విఆర్.కళాశాల విద్యార్థి పవన్ కుమార్ కృష్ణ యూనివర్సిటీ తరఫున ఎంపికయ్యాడు. కళాశాల యాజమాన్యం ఎర్రం రెడ్డి బాబూరావు, సెక్రటరీ వాసిరెడ్డి గోపాలకష్ణమూర్తి, ప్రిన్సిపాల్ రాయప్ప , ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ వాసిరెడ్డి నాగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

హిందీ పరీక్షల్లో చిన్నారుల ప్రతిభ

ప్రజాశక్తి - తిరువూరు : దక్షిణభారత హిందీ ప్రచార సభ గత సెప్టెంబరులో నిర్వహించిన వార్షిక పరీక్షల్లో ఇద్దరు బాలురు మండల స్థాయిలో అత్యధిక మార్కులు సాధించినట్లు హిందీ ప్రచారక్ రేపాక రఘునందన్ తెలిపారు. ప్రవేశికలో కంది బోయిన జయాదిత్య 300 మార్కులకు 202, అతని సోదరుడు శ్రీరామ్ రాష్ట్ర భాష పరీక్షలో 200 మార్కు లకు 182 సాధించినట్లు తెలిపారు.

వైసిపి రాష్ట్ర కార్యదర్శిగా వేములకొండ

ప్రజాశక్తి - జి.కొండూరు : వైసిపి అధినేత, మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైసిపి రాష్ట్ర కార్య దర్శిగా వేముల కొండ తిరుపతి రావును నియ మిస్తున్నట్లు ఆ పార్టీ

కేంద్ర కార్యాలయం నుండి పత్రికా ప్రకటన విడుదల చేసింది. మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండలానికి చెందిన తిరుపతిరావు వైసిపి స్థాపితం నుండి జగన్ వెంటే ఆయన ఉన్నారు. 2014 నుండి 2019 వరకు ఆయన జి.కొండూరు ఎంపిపిగా పనిచేశారు. ఆ తర్వాత పార్టీలో అనేక పదవులను పొందారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.